


www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY




సంపుటి: 01 | సంచిక: 219 | హైదరాబాద్ | ఆదివారం | 30-11-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు




## వరంగల్ అభివృద్ధికి 800 కోట్లు

విమానాశ్రయ నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నాం

కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీని అభివృద్ధి చేస్తున్నాం

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి.. వరంగల్ లో పర్యటన

భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కిషన్ రెడ్డి

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):** కేంద్రమంత్రి జీ కిషన్‌రెడ్డి శనివారం వరంగల్ జిల్లాలో పర్యటించారు. వరంగల్ నగరం అభివృద్ధి, కీలక మౌలిక వసతుల ప్రాజెక్టుల పురోగతిని పరిశీలించేందుకు ఆయన ఈ పర్యటనను ఏర్పాటు చేశారు. ఉదయం నుంచే జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, బీజేపీ ..మిగతా 2లో

## ముగిసిన మొదటి విడత నామినేషన్లు

మొదటి విడతలో 4,236 గ్రామ పంచాయతీలు

37,440 వార్డుల్లో నామినేషన్ల స్వీకరణ

వచ్చే నెల 11న పోలింగ్, ఓట్ల లెక్కింపు



**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):** తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల మొదటి దశకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ గడువు ఈరోజు సాయంత్రంతో ముగిసింది. మొదటి విడతలో 4,236 గ్రామ పంచాయతీలకు, 37,440 వార్డులకు నామినేషన్లు స్వీకరించారు. ఆదివారం నామినేషన్ల పరిశీలన ఉంటుందని, అదే రోజు చెల్లుబాటు అయిన నామినేషన్ల వివరాలు వెల్లడిస్తారని అధికారులు తెలిపారు. సోమవారం అప్పీలు స్వీకరణ, డిసెంబర్ 2న అప్పీళ్ల పరిష్కారం ..మిగతా 2లో

## జర్నలిస్టులకు మంత్రి పొంగులేటి కీలక హామీ

03





## హైదరాబాద్‌లో సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ టీమ్

సీపీ సజ్జనార్ కీలక నిర్ణయం..

సంచలన కేసుల కోసం

హైదరాబాద్ పోలీసుల కొత్త అస్త్రం

సీపీ సజ్జనార్ ఆధ్వర్యంలో

పోలీసు శాఖ సన్నాహాలు

సంచలన, కీలక కేసులను

సీఐటీకి అప్పగించాలని నిర్ణయం

దర్యాప్తు వేగవంతం

చేయడమే ప్రధాన లక్ష్యం

కేసు దర్యాప్తు నుంచి కోర్టు

ట్రయల్ వరకు సీఐటీ పర్యవేక్షణ

03




## అల్ ఫలా వర్సిటీలో 18 లక్షలు సీజ్

నిందితురాలు షాహీన్ ఉన్న గదిలో

నగదు దొరికినట్లు సమాచారం

వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్

కార్యకలాపాల కోసం!

ఢిల్లీ పేలుడు ఘటన కేసులో

దర్యాప్తు ముమ్మరం

ఈ నగదు లావాదేవీలపై ఆరా

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):** ఢిల్లీ పేలుడు కేసులో దర్యాప్తు వేగం పెరిగింది. జాతీయ దర్యాప్తు సంస్థ ఈ ఘటన వెనుక ఉన్న ఉగ్రవాద నేపథ్యాన్ని ఛేదించేందుకు దర్యాప్తు కొనసాగిస్తోంది. ఈ కేసులో కీలకంగా ఎదిగిన అల్ ఫలా యూనివర్సిటీపై ఇటీవల ఎన్ఐఏ అధికారులు ముమ్మరంగా సోదాలు నిర్వహించారు. యూనివర్సిటీ హాస్టల్ గదుల్లో

## తెలంగాణలో 2047 నాటికి లక్ష మెగావాట్ల విద్యుత్ అవసరం



ప్రస్తుత గరిష్ఠ డిమాండ్

16 వేల మెగావాట్లు

రాబోయే రెండు దశాబ్దాల్లో

ఆరింతలు పెరిగే అవకాశం

మేము కమిట్‌మెంట్‌తో

పని చేస్తున్నాం

2047 నాటికి 1,39,310

మెగావాట్ల విద్యుత్ అవసరం

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):** రాష్ట్రాన్ని 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోందని, దానికి తగ్గట్టుగా విద్యుత్ రంగంలో భారీ పెట్టుబడులు, సుదీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. శనివారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2047 నాటికి రాష్ట్ర విద్యుత్ డిమాండ్ ..మిగతా 3లో

దిత్వా

## తుపాను బీభత్సం..

శ్రీలంకలో 123 మంది మృతి

130 మంది గల్లంతు

44 వేల మందికి పైగా

నిరాశ్రయులు..

కొనసాగుతున్న సహాయక చర్యలు

శ్రీలంకకు అండగా భారత్..

ప్రధాని మోదీ సంతాపం




02

## కేసీఆర్ తుపాకి లాంటోడు

సమయం

వచ్చినప్పుడు పేలుతాడు

ఎప్పుడు పేలాలో

ఆయనకు బాగా తెలుసు

రేవంత్ ఏనాడైనా కేసీఆర్

ప్రస్తావన లేకుండా మాట్లాడారా?

కేసీఆర్ ప్రభావానికి

ఆయన ప్రసంగాలే నిదర్శనం

దీక్షా దివస్ కార్యక్రమంలో

బీఆర్ఎస్ వర్కింగ్

ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె. తారక రామారావు (కేటీఆర్) మరోసారి తన తండ్రి, పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ రాజకీయ వ్యూహాత్మకతను గొప్పగా కొనియాడారు. ఏడాదిన్నరగా కేసీఆర్ బహిరంగ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ "కనబడట్లేదు, వినబడట్లేదు" అని విమర్శలు వస్తున్న నేపథ్యంలో ..మిగతా 2లో

## దీక్షా దివస్ పేరుతో బీఆర్ఎస్ డ్రామాలు



అధికారంలో ఉన్నప్పుడే

ఒకేరోజు.. ఇప్పుడేమో

పదిరోజులు ఎందుకు ?

ప్రజలను తప్పుదోవ

పట్టించే కుట్ర


పదేండ్లలో

బీఆర్ఎస్ చేసిందేంటి?

గులాబీ పార్టీపై మంత్రి

సీతక్క విమర్శలు

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):** మంత్రి సీతక్క బీఆర్ఎస్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు కేవలం ఒక్కరోజే దీక్షా దివస్ నిర్వహించిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు అధికారానికి దూరమైన తర్వాత పదిరోజులపాటు దీక్షా దివస్ ..మిగతా 2లో



## అందుకే ఐ బొమ్మ

ఐ-బొమ్మ, బప్పం పేర్లు

ఎందుకు పెట్టాడో చెప్పిన

ఐబొమ్మ రవి!

ముగిసిన ఐ-బొమ్మ

రవి రెండో విడత కస్టడీ

ఐ-బొమ్మ పూర్తి పేరు

ఇంటర్నెట్ బొమ్మ అని వెల్లడి

సాంకేతిక సమస్య

కారణంగా బలపం

పేరు బప్పంగా

02

# అందుకే ఐ బొమ్మ

- ఐ-బొమ్మ, బప్పం పేర్లు ఎందుకు పెట్టాడో చెప్పిన ఐబొమ్మ రవి!
- ముగిసిన ఐ-బొమ్మ రవి రెండో విడత కస్టడీ
- ఐ-బొమ్మ పూర్తి పేరు ఇంటర్నెట్ బొమ్మ అని వెల్లడి
- సాంకేతిక సమస్య కారణంగా బలపం పేరు బప్పంగా

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

పైరసీ వెబ్‌సైట్లు 'ఐబొమ్మ', 'బప్పం'ల పేర్లు ఎందుకు పెట్టారనే విషయాన్ని ఐబొమ్మ రవి విచారణలో వెల్లడించాడు. ఐబొమ్మ రవిని అరెస్టు చేసిన పోలీసులు మొదట ఐదు రోజుల పాటు కస్టడీకి తీసుకుని విచారించారు. ఈ కేసులో మరిన్ని విషయాలు తెలుసుకోవడానికి అతడిని మరోసారి కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరగా, నాంపల్లి ప్రత్యేక న్యాయస్థానం అంగీకరించింది. అతడి రెండో విడత కస్టడీ నేటితో ముగిసింది.

పోలీసుల విచారణలో అతడు పలు ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. ఐబొమ్మ పూర్తి పేరు ఇంటర్నెట్ బొమ్మ అని తెలిపాడు. విశాఖలో సినిమాను బొమ్మ అని పిలిచేవారని అందుకే ఆ పేరు పెట్టినట్లు చెప్పాడు. మరో పైరసీ వెబ్‌సైట్‌కు బలపం అని పేరు పెట్టాలనుకున్నప్పటికీ, డొమైన్‌లో సాంకేతిక సమస్య కారణంగా 'ఎల్' అక్షరాన్ని తొలగించి 'బప్పం'గా మార్చినట్లు వెల్లడించాడు.

ఐబొమ్మ రవి రెండో విడత కస్టడీ ఈరోజుతో ముగిసింది. ఇందులో భాగంగా పోలీసులు అతడిని మూడు రోజుల పాటు ప్రశ్నించి, కీలక విషయాలను రాబట్టారు. పైరసీకి సంబంధించిన అడ్వాన్స్‌డ్ సాంకేతికత గురించి పోలీసులకు రవి వివరించాడు. తాను అప్‌లోడ్ చేసిన సినిమాలు టెలిగ్రామ్ నుండి తీసుకున్నవేనని చెప్పాడు. కస్టడీ ముగియడంతో పోలీసులు అతడిని కోర్టులో హాజరుపరిచారు.






## దీక్షా దివస్ పేరుతో బీఆర్ఎస్ డ్రామాలు

**మొదటిపేజీ తరువాయి**

పేరుతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇది పూర్తి రాజకీయ నాటకమని, ప్రజల్లో తిరిగి చేరాలన్న ఆత్రుతతోనే ఆ పార్టీ ఇలా కార్యక్రమాలు చేపడుతోందని ఆమె విమర్శించారు.

సీతక్క మాట్లాడుతూ, ప్రజలకు పది సంవత్సరాల పాలనలో చేసిన అభివృద్ధి ఏంటో బీఆర్ఎస్ నేతలు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలు ఇప్పుడు ప్రశ్నించే స్థితికి వచ్చారని, అభివృద్ధి చూపించలేకపోవడంతోనే నాటకాలకు తెరదించారని అన్నారు.

ఆమె ఇంకా పేర్కొంటూ, రెండు సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించిందని, ముఖ్యంగా గృహవసతి, ఆరోగ్య సేవలు, రైతు సహాయాలు, మహిళా సంక్షేమ కార్యక్రమాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని వివరించారు. ఈ విజయాలను ప్రజలకు తెలియజేయడానికి కాంగ్రెస్ పార్టీ పదిరోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు, సభలు, ప్రజాసంఘర్షణ యాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను అడ్డుకోవడానికి, దృష్టి మళ్లించడానికి బీఆర్ఎస్ దీక్షా దివస్ పేరుతో రాజకీయ నాటకాలు చేస్తున్నదని ఆమె మండిపడ్డారు.

సీతక్క మాట్లాడుతూ, తెలంగాణ ఏర్పడ్డ తర్వాత అత్యధిక లాభాలు పొందింది కేసీఆర్ కుటుంబమేనని విమర్శించారు. ప్రజల కోసం పోరాడిన చరిత్ర లేకపోయినా, అధికారం ఉన్నప్పుడే ప్రజల్లో ఉంటామని, లేకపోతే బయట కనిపించకూడదని ఆ పార్టీ



నేతలు భావిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న దీక్షా దివస్ కార్యక్రమాలు ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయాయని, వాటిని తెలంగాణ ప్రజలు పెద్దగా పట్టించుకోవడం లేదని ఆమె వ్యాఖ్యానించారు.

నాంపల్లి కోర్టుకు హాజరైన సందర్భంగా సీతక్కకి సంబంధించి మరో పరిణామం చోటుచేసుకుంది. 2021లో కరోనా కాలంలో కొవిడ్ చికిత్సను ఆరోగ్యశ్రీలో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఆమె హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద దీక్ష చేపట్టారు. ఆ సమయంలో ఉన్న ప్రభుత్వం ఆమెపై కేసు నమోదు చేసింది. కేసు విచారణలో భాగంగా ఆమె నాంపల్లిలోని ప్రజా ప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు.

కోర్టు విచారణ అనంతరం సీతక్క మాట్లాడుతూ, ప్రజల కోసం పోరాడినందుకే తమపై కేసులు పెట్టారని, కానీ ఏ ఒత్తిడికీ తాము లొంగబోమని స్పష్టం చేశారు. నిజమైన ప్రజాసేవ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని, తాము చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని ఆమె తెలిపారు.

## ఆత్మకూరులో ఘనంగా 'దీక్ష దివాస్

**మక్తల్ నవంబర్ 29(సిద్ది-పేట పవర్):**




తెలంగాణ రాష్ట్ర సాధకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాష్ట్ర సాధన కోసం ప్రారంబించిన ఆమరణ నిరాహార దీక్షకు నేటితో 16 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మక్తల్ నియోజకవర్గంలో దీక్ష దివాస్‌ను ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ప్రజలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ముఖ్య అతిథిగా వచ్చిన మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడిన ఆయన, "తెలంగాణ సాధనకు కేసీఆర్ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది. ప్రజల కోసం ప్రాణాలనే పణంగా పెట్టి చేసిన దీక్ష ఫలితమే రాష్ట్ర రూపకల్పనకు కారణం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు మండల, మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు, బీఆర్ఎస్వీ నేతలు, యువజన నాయకులు పాల్గొన్నారు. కేసీఆర్ దీక్ష స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని యువతను పిలుపునిచ్చారు.

# వరంగల్ అభివృద్ధికి 800 కోట్లు

**మొదటిపేజీ తరువాయి**

చర్యలు తీసుకుంటామని చెప్పారు.

నాయకులు ఆయనకు స్వాగతం పలికారు. పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి, ప్రస్తుత ప్రాజెక్టుల పురోగతిపై మంత్రికి అధికారులు వివరాలు అందించారు. సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడిన కిషన్‌రెడ్డి, వరంగల్ ప్రాంతపు అభివృద్ధికి కేంద్రం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. వరంగల్ విమానాశ్రయం నిర్మాణ పనులను వేగవంతం చేయాలని నిర్ణయించామని తెలిపారు. ప్రాథమిక దశలో ఏటీఆర్ సేవలను ప్రారంభించే అవకాశాలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజల స్పందన, ప్రయాణ అవసరాలు, డిమాండ్‌ను బట్టి తదుపరి దశల్లో పెద్ద విమానాల సేవలు, మరిన్ని రూట్లు ప్రారంభించే దిశగా అలాగే, కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాముఖ్యతనిస్తున్న కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ ఫ్యాక్టరీ పూర్తిగా ఆపరేషనల్ అయితే తెలంగాణలో వేలాది ఉద్యోగ అవకాశాలు సృష్టించే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు.

తన పర్యటనలో వరంగల్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పురోగతిని కూడా ఆయన పరిశీలించారు. రైల్వే ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, ప్రపంచస్థాయి సౌకర్యాలు అందేలా పనులను త్వరగా పూర్తి చేయాలని రైల్వే అధికారులకు సూచించినట్లు తెలిపారు.

కిషన్‌రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు ఇప్పటి వరకు రూ.874 కోట్లు కేటాయించామని చెప్పారు. ఈ నిధులతో తాగునీరు, డ్రెయినేజీ, పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి వేగవంతం అవుతుందని పేర్కొన్నారు.

అదేవిధంగా, చారిత్రక వారసత్వ సంపద సంరక్షణకు కేంద్రం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. హృదయ్ పథకం (HRIDAY) కింద వరంగల్



పురాతన ఆలయాల పునరుద్ధరణ కోసం కేంద్రం నిధులు విడుదల చేసిందని చెప్పారు. ముఖ్యంగా యునెస్కో వారసత్వ స్థలంగా గుర్తింపు పొందిన రామప్ప ఆలయం అభివృద్ధి కోసం కేంద్రం రూ.146 కోట్లు మంజూరు చేసిందని, ఈ పనులు పూర్తయ్యే సరికి రామప్ప అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా మరింత ఎదగనున్నదని అన్నారు. వరంగల్ అభివృద్ధి కేంద్రం ప్రాధాన్యతల జాబితాలో ఉందని, పలు ప్రాజెక్టులు పూర్తయిన తర్వాత ఈ ప్రాంతం రవాణా, పర్యాటకం, పరిశ్రమల రంగాల్లో మరింత ఎదగనుందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

## 'దిత్వా' తుపాను బీభత్సం..

- శ్రీలంకలో 123 మంది మృతి
- 130 మంది గల్లంతు
- 44 వేల మందికి పైగా నిరాశ్రయులు..
- కొనసాగుతున్న సహాయక చర్యలు
- శ్రీలంకకు అండగా భారత్.. ప్రధాని మోదీ సంతాపం

**శ్రీలంక, (సిద్దిపేట పవర్):**

శ్రీలంకను 'దిత్వా' తుపాను అతలాకుతలం చేసింది. ఈ తుపాను కారణంగా సంభవించిన భారీ వర్షాలు, వరదలతో ఇప్పటివరకు 123 మంది మరణించగా, మరో 130 మంది గల్లంతయ్యారని విపత్తు నిర్వహణ కేంద్రం (DMC) ఈరోజు వెల్లడించింది. వారం రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల ఇళ్లు ధ్వంసం కావడంతో సుమారు 43,995 మందిని ప్రభుత్వ పునరావాస కేంద్రాలకు తరలించినట్లు డీఎంసీ డైరెక్టర్ జనరల్ సంపత్ కొటువెగోడ తెలిపారు.

తుపాను శ్రీలంక తీరం నుంచి భారత్ వైపు కదులుతున్నప్పటికీ, దేశంలో తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా రాజధాని కొలంబో గుండా ప్రవహించే కెలని నది ఉప్పొంగడంతో నదీ తీర ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. శుక్రవారం సాయంత్రమే ఈ నది ప్రమాదకర స్థాయికి చేరడంతో వందల మందిని తాత్కాలిక శిబిరాలకు పంపించారు. "సాయుధ బలగాల సహాయంతో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి" అని కొటువెగోడ మీడియాకు వివరించారు.

**లంకకు భారత్ ఆపన్నహస్తం**

ఈ విపత్కర పరిస్థితుల్లో శ్రీలంకకు అండగా నిలిచేందుకు భారత్ ముందుకొచ్చింది. బాధితుల కోసం ఇప్పటికే విమానంలో సహాయ సామగ్రిని పంపింది. శ్రీలంకలో ప్రాణనష్టం పట్ల భారత ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. అవసరమైతే మరింత సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన 'ఎక్స్' వేదికగా హామీ ఇచ్చారు.దేశవ్యాప్తంగా సహాయక చర్యల్లో సైన్యాన్ని కూడా రంగంలోకి దించారు. హెలికాప్టర్లు, బోట్ల ద్వారా వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడుతున్నారు. 2016లో సంభవించిన వరదల కన్నా ఈసారి పరిస్థితి తీవ్రంగా ఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.



## కేసీఆర్ తుపాకి లాంటోడు

**మొదటిపేజీ తరువాయి**

కేటీఆర్ స్పందించారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించిన 'దీక్షాదివస్' (2009లో కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన రోజు) వేడుకల్లో పాల్గొన్న కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. 'ఏడాదిన్నరగా కేసీఆర్ కనబడట్లేదు, వినబడట్లేదు అని కొందరు అంటున్నారు. కానీ మాట్లాడినా, మాట్లాడకపోయినా కేసీఆర్ సంచలనమే! ఎప్పుడు ఎదురుదాడి చేయాలో, ఎప్పుడు వెనకడుగు వేయాలో ఆయనకు బాగా తెలుసు. పనైపోయింది అన్న ప్రతిసారీ తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ముందుకు తీసుకెళ్లారు. ఇప్పుడు కూడా ఎప్పుడు పేలాలో, ఎప్పుడు బయటకు రావాలో కేసీఆర్‌కు బాగా తెలుసు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క ప్రసంగమైనా కేసీఆర్ పేరు లేకుండా చేశారా? ప్రతి ప్రసంగంలోనూ కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటూ మాట్లాడుతున్నారు. అదే కేసీఆర్ ప్రభావం!

తెలంగాణ ఉద్యమ చరిత్రలో కీలక మలుపు తిప్పిన 2009 నవంబర్ 29వ తేదీని పురస్కరించుకుని ప్రతి ఏటా బీఆర్ఎస్ ''దీక్షాదివస్''ను ఘనంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేటీఆర్‌తో పాటు సీనియర్ నాయకులు హరీశ్ రావు, టి. ప్రకాష్ గౌడ్, సభాపతి రవికాంత్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు నాయకులు పాల్గొన్నారు. కేటీఆర్ మాటలు రాష్ట్ర రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. కేసీఆర్ త్వరలోనే బహిరంగ రాజకీయాల్లో సంచలనాత్మక ''రీ ఎంట్రీ'' ఇవ్వబోతున్నారని, పార్టీ కార్యకర్తల్లో జోష్ నింపేందుకు ఈ వ్యాఖ్యలు ఉద్దేశపూర్వకంగానే చేశారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత కేసీఆర్ ఎక్కువగా ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌లోనే గడుపుతూ, అప్పుడప్పుడు పార్టీ కార్యకర్తలతో సమావేశమవుతూ ఉంటారు తప్ప బహిరంగ సభలు, మీడియా సమావేశాలకు దూరంగా ఉంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేటీఆర్ ''ఎప్పుడు పేలాలో కేసీఆర్‌కు తెలుసు'' అన్న మాట రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణుల్లో భారీ ఉత్తేజాన్ని నింపింది. కాంగ్రెస్, బీజేపీ నేతలు మాత్రం ''కేసీఆర్ రాజకీయంగా రిటైర్డ్ అయిపోయారు'' అని విమర్శిస్తూనే ఉన్నారు. కానీ కేటీఆర్ వ్యాఖ్యలతో మరోసారి ''పింక్ బాస్'' రాజకీయ ప్రత్యర్థులకు ఆందోళన కలిగించే స్థాయిలో ఉన్నారన్న చర్చ మొదలైంది.




## ముగిసిన మొదటి విడత
# నామినేషన్లు

**మొదటిపేజీ తరువాయి**

ఉంటుందని పేర్కొన్నారు. డిసెంబర్ 3న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను వెల్లడిస్తారు. వచ్చే నెల 11న పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఉపసర్పంచ్ ఎన్నిక జరుగుతాయని అధికారులు తెలిపారు. రేపటి నుండి డిసెంబర్ 2 వరకు రెండవ విడత ఎన్నికల నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండవ విడతలో 193 మండలాల్లోని 4,333 పంచాయతీలకు, 38,350 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి.

ఇదిలా ఉండగా, వికారాబాద్ తాండూరు మండలంలో సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్లు దాఖలు చేసే ప్రక్రియరాత్రి 7 గంటలు దాటినా కొనసాగింది. పదుల సంఖ్యలో అభ్యర్థులు ఉండటంతో రాత్రి 9 గంటల వరకు ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. సాయంత్రం 5 గంటలకు నామినేషన్ల గడువు ముగిసింది. ఆ సమయానికి క్యూలో ఉన్న అభ్యర్థులకు టోకెన్లు జారీ చేసి నామినేషన్ పత్రాల దాఖలుకు అనుమతిస్తున్నారు.



## అల్ ఫలా వర్సిటీలో 18 లక్షలు సీజ్

**మొదటిపేజీ తరువాయి**

దాదాపు ఆరు గంటల పాటు పరిశీలన చేపట్టిన అధికారులు అనేక పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, హార్డ్‌డిస్కులు స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో నిందితురాలిగా భావిస్తున్న షాహీన్ షహీద్ నివసించిన గదిలో భారీగా నగదు దొరికినట్లు తెలుస్తోంది. సుమారు రూ.18 లక్షల నగదు బండ్ల రూపంలో లభ్యమైందని, దీనిపై జాతీయ స్థాయి ఆంగ్ల మీడియా సంస్థలు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ కథనాలు ప్రచురించాయి. ఈ మొత్తం డబ్బును 'వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్' కార్యకలాపాలకు నిధులుగా ఉపయోగించడానికే దాచినట్లు ప్రారంభ దర్యాప్తులో బయటపడుతోందని సమాచారం.

ఈ నగదు ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరెవరితో కలిసి ఈ ఫండింగ్ నెట్‌వర్క్ నడిపింది? అనే అంశాలపై ఎన్ఐఏ ప్రత్యేక దృష్టి సారించింది. డబ్బు మూలాలు, ట్రాన్సాక్షన్ పద్ధతి, డిజిటల్ లావాదేవీల వివరాల కోసం అధికారులు ఇప్పటికే పలు బ్యాంకులు, ఫిన్‌టెక్ సంస్థలకు నోటీసులు పంపినట్లు తెలుస్తోంది. అలాగే షాహీన్ గత కొంతకాలంగా ఎవరిని సంప్రదించింది? ఎవరి ద్వారా నిధులు సేకరించింది? ఏ వర్గాలతో కమ్యూనికేషన్ జరిపింది? అనే కోణాల్లో కూడా విచారణ కొనసాగుతోంది. ఆమె మొబైల్, లాప్‌టాప్, ఇ మేల్ అకౌంట్లను ఫోరెన్సిక్ నిపుణులు పూర్తి స్థాయిలో స్కాన్ చేస్తున్నారు. ఈ పరిశోధనల ద్వారా ఉగ్రవాద నెట్‌వర్క్‌లో ఉన్న ఇతర సభ్యుల వివరాలు కూడా బయటపడే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. దిల్లీ పేలుడు కేసులో ఇప్పటివరకు దాదాపు డజను మందిని ప్రశ్నించిన ఎన్ఐఏ, తదుపరి దశలో మరికొంతమందిని విచారణకు పిలిచే అవకాశం ఉంది. మొత్తం టెర్రర్ మాడ్యూల్‌ను పూర్తిగా ఛేదించే వరకూ దర్యాప్తును విస్తరించే సూచనలు కనిపిస్తున్నాయి.



# ఎక్కడ చూసినా ఎన్నికల సందడే.

**సిద్దిపేట పవర్ మిరుదొడ్డి నవంబర్ 29**

సిద్దిపేట జిల్లాలోని మండల కేంద్రమైన మిరుదొడ్డి మండల పల్లెల్లో సర్పంచ్ ఎన్నికల జోరు కొనసాగుతుంది ఎక్కడ చూసినా చూసిన చర్చలు చెలరేగే చౌరస్తాలు మొబైల్ డేటాతో సోషల్ మీడియా క్యాంపెయిన్లు సాయంత్రాలు 'టీ స్టాల్' రాజకీయాలు పెద్దాపెద్దల జోక్యాలు, జాతి సమీకరణ లెక్కలు ఎవరెవరికీ వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని నిఘ ఉండడం నవ్వులు, అభినందనలు అన్నీ రాజకీయ వలపునే ప్రజలు మాత్రం ఆశతో ఎదురు వారి సమస్యలు మాత్రం పరిష్కారం కోసం ఎదురు చూస్తూనే: రోడ్లు ఎప్పుడు బాగవుతాయి? నీరు ఎప్పుడు వస్తుంది? ఉద్యోగం ఎప్పుడు! ఇళ్లు ఎప్పుడు అభ్యర్థులు మాత్రం ప్రతిజ్ఞల వరదతో "ఇవన్నీ గెలిచాక చేస్తాం" అని హామీల హంగామా. ఎన్నికల వేడిలో మండుతున్న గ్రామాలు. పార్టీల శిబిరాలు జోరందుకుంటున్నాయి. ఓటర్ల లెక్కలు పెరిగిపోయాయి. కుర్రకారే కాదు, పెద్దలుకూడా రాజకీయాల్లో మునిగిపోయారు.ఎన్నికల బరిలో ఎవరు గెలుస్తారు.? గుర్తులు మాత్రమే మారతాయేమో కానీ గ్రామాల అభివృద్ధి గురించి మాత్రం మాట్లాడడం లేదు ఈ సర్పంచ్ ఎన్నికలలో ప్రజలు అభివృద్ధి జరుగుతుందేమో అని ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్నారు.



# తెలంగాణలో 2047 నాటికి లక్ష మెగావాట్ల విద్యుత్ అవసరం

**మొదటిపేజీ తరువాయి**

లక్ష మెగావాట్లకు చేరుకుంటుందని అంచనా వేశారు. ప్రస్తుతం రాష్ట్ర గరిష్ఠ డిమాండ్ సుమారు 16,000 మెగావాట్లు ఉండగా, రాబోయే రెండున్నర దశాబ్దాల్లో ఇది ఆరింతలు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరిస్తూ భట్టి విక్రమార్క ఈ కింది అంశాలను వెల్లడించారు.

ఇప్పటి వరకు విద్యుత్ ఉత్పత్తిపైనే దృష్టి పెట్టాం, కానీ స్టోరేజ్ పైన పెద్దగా ప్లాన్ చేయలేదు.

ఇకనైనా బ్యాటరీ స్టోరేజ్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉంది. రాష్ట్రంలో 12 ప్రాంతాల్లో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. సోలార్, విండ్ వంటి పునర్వినియోగ శక్తి ఉత్పత్తిని రోజూ రాత్రి సమయంలోనూ అందుబాటులో ఉంచేందుకు స్టోరేజ్ అనివార్యం. పారిశ్రామిక అభివృద్ధి, డేటా సెంటర్లు, ఎలక్ట్రిక్ వాహనాలు, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్లు, భవిష్యత్తులో వచ్చే కొత్త టెక్నాలజీలు - ఇవన్నీ కలిపి విద్యుత్ డిమాండ్‌ను భారీగా పెంచుతాయని భట్టి విక్రమార్క అంచనా వేశారు. ఈ డిమాండ్‌ను ముందుగానే గుర్తించి, ఇప్పుడే ప్రణాళికలు రూపొందిస్తేనే 2047 లక్ష్యం సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు.



# పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

- **యువజన నాయకులు సందబోయిన వెంకటేష్**

**చేర్యాల, నవంబర్ 29 (సిద్దిపేట పవర్)**

చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి అమరగొండ పొచవ్వ కి చెందిన CMRF (రూపాయలు 28,000 విలువ గల) చెక్కును, అదే గ్రామానికి చెందిన యువజన నాయకులు సందబోయిన వెంకటేష్ అందించారు..ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ పేద ప్రజలకు ఒక వరం లాగా CMRF చెక్కులు ఉపయోగపడుతున్నాయి అని తెలిపారు..అమరగొండ పొచవ్వ కుటుంబ సభ్యులు వెంకటేష్ కి కృతజ్ఞతలు తెలిపారు..



# జర్నలిస్టులకు మంత్రి పొంగులేటి కీలక హామీ

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ శనివారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసింది. హైదరాబాద్‌లోని సచివాలయంలోని తన చాంబర్లో టీడబ్ల్యూజేఎఫ్ అడ్ హక్ కమిటీ కన్వీనర్ పి రాంచందర్, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య ఉపాధ్యక్షులు బి.రాజశేఖర్, పి.రాధిక, గుడిగ రఘు, కార్యదర్శి ఈ.చంద్రశేఖర్, హెచ్‌యూజే అధ్యక్షులు బి.అరుణ్ కుమార్, నాయకులు అచ్చిన ప్రశాంత్ తదితరులు మంత్రిని కలిశారు. దాదాపు గంటపాటు జర్నలిస్టుల సమస్యంపై చర్చించారు. వెంటనే అక్రిడిటేషన్లు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో హెల్త్ స్కీం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇండ్లస్థలాల విషయంలో కొత్త విధానం తీసుకురావాలని మంత్రిని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో.. ఇండ్లస్థలాల సమస్యలపై జర్నలిస్టు సంఘాలు, సీనియర్ జర్నలిస్టుతో సమావేశం నిర్వహించి పరిష్కరించాలని కోరారు.

చనిపోయిన జర్నలిస్టులకు రూ.20 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కోరారు. మహిళా జర్నలిస్టులకు రాత్రిపూట రవాణా సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని ఇతర రాష్ట్రాల మాదిరిగా..రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీలు ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి అటాక్స్ కమిటీని నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు స్పందించిన మంత్రి పొంగులేటి.. త్వరలో జర్నలిస్టుల సంఘాలతో సమావేశం నిర్వహించి సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఫెడరేషన్ నాయకులకు హామీ ఇచ్చారు. అంతకుముందు సమాచార శాఖ డైరెక్టర్ కిషోర్ బాబు, అదనపు డైరెక్టర్ డీఎస్ జగన్‌లను కలిసిన టి డబ్ల్యూజేఎఫ్ నాయకులు వినతిపత్రాలు అందజేశారు.



# హైదరాబాద్‌లో సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ టీమ్

- **సీపీ సజ్జనార్ కీలక నిర్ణయం..**
- **సంచలన కేసుల కోసం హైదరాబాద్ పోలీసుల కొత్త అస్త్రం**
- **సీపీ సజ్జనార్ ఆధ్వర్యంలో పోలీసు శాఖ సన్నాహాలు**
- **సంచలన, కీలక కేసులను సీఐటీకి అప్పగించాలని నిర్ణయం**
- **దర్యాప్తు వేగవంతం చేయడమే ప్రధాన లక్ష్యం**
- **కేసు దర్యాప్తు నుంచి కోర్టు ట్రయల్ వరకు సీఐటీ పర్యవేక్షణ**



**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

హైదరాబాద్ పోలీసు శాఖ దర్యాప్తు ప్రక్రియను మరింత పటిష్టం చేసే దిశగా కీలక నిర్ణయం తీసుకోనుంది. నగరంలో సంచలనం సృష్టించే, కీలకమైన కేసుల విచారణ కోసం ప్రత్యేకంగా సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సీఐటీ)ను ఏర్పాటు చేసేందుకు పోలీస్ కమిషనర్ సజ్జనార్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ కొత్త బృందం ఏర్పాటుతో ముఖ్యమైన కేసుల దర్యాప్తు వేగవంతం అవుతుందని ఉన్నతాధికారులు భావిస్తున్నారు.

ప్రస్తుతం అన్ని రకాల కేసులను స్థానిక పోలీస్ స్టేషన్లు, ఇతర విభాగాలు దర్యాప్తు చేస్తున్నాయి. అయితే, సీఐటీ ఏర్పాటు ద్వారా సాధారణ కేసులతో సంబంధం లేకుండా కేవలం సంచలనాత్మక కేసులపైనే పూర్తిస్థాయిలో దృష్టి సారించే అవకాశం ఉంటుంది. ఇది దర్యాప్తులో జాప్యాన్ని నివారించి, నాణ్యతను పెంచుతుందని పోలీసు శాఖ అంచనా వేస్తోంది.

ఈ సీఐటీ బృందం బాధ్యతలు కేవలం దర్యాప్తుకే పరిమితం కావు. కేసు నమోదు దగ్గర నుంచి ఆధారాల సేకరణ, కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయడం, ఆ తర్వాత కేసు విచారణ (ట్రయల్) ప్రక్రియను కూడా ఈ టీమ్ నిశితంగా పర్యవేక్షిస్తుంది. కేసు మొదటి దశ నుంచి తుది తీర్పు వెలువడే వరకు పూర్తి బాధ్యత వహించేలా సీఐటీ విధివిధానాలను రూపొందిస్తున్నారు. ఈ నిర్ణయంతో కీలక కేసుల్లో దోషులకు త్వరగా శిక్ష పడేలా చేయవచ్చని అధికారులు ఆశిస్తున్నారు.

# 'తెలంగాణ ఏర్పాటు బిజెపి వల్లే'

- **బిఆర్ఎస్–కాంగ్రెస్... తెలంగాణ ద్రోహులు**
- **బిజెపి నేత మల్లేశ్వరపు రాజేశ్వరి**

**సికింద్రాబాద్, నవంబర్ 29 ( సిద్దిపేట పవర్ ):**



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిజెపి వల్లే సాధ్యమైందని రజక సెల్ రాష్ట్ర కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తెలంగాణపై ద్రోహపూరితంగా వ్యవహరించాయని విమర్శించారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ——కేసీఆర్ దీక్ష నాటకమని, ఆ సమయంలో విద్యార్థులు, యువకులే ఉద్యమానికి బలం చేకూర్చారని పేర్కొన్నారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రకటించిన నిర్ణయాన్ని ఆంధ్ర నేతల ఒత్తిడికి తలొగ్గి వెనక్కి తీసుకోవడంతో 1200 మంది అమరవీరులు ప్రాణాలు అర్పించాల్సి వచ్చిందని అన్నారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు బిజెపి స్పష్టమైన మద్దతు ప్రకటించిందని, సుష్మా స్వరాజ్-ప్రకాశ్ జవదేకర్ ప్రవేశపెట్టిన ప్రైవేట్ మెంబర్ బిల్లును కాంగ్రెస్ ఎందుకు తిరస్కరించిందో చెప్పాలని డిమాండ్ చేశారు. 2014లో బిజెపి మద్దతుతోనే తెలంగాణ బిల్లు ఆమోదం పొందిందని, అప్పట్లో బిఆర్ఎస్‌కు రెండు సీట్లు మాత్రమే ఉండగా కెసిఆర్ ఓటింగ్‌కి గైర్హాజరైన విషయాన్ని బిఆర్ఎస్ శ్రేణులు గుర్తుంచుకోవాలని అన్నారు.ఉద్యమకారులపై కాల్పులు జరిపిన రేవంత్ రెడ్డి వంటి వారే నేడు ముఖ్యమంత్రులవడం దురదృష్టకరమని, బంగారు తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చిన పార్టీలు రాష్ట్ర ఏర్పాటుపై కీర్తి పుచ్చుకోవడం సిగ్గుచేటని రాజేశ్వరి మండిపడ్డారు.

# ఘనంగా "దీక్షా దీవస్ " దీక్షను ప్రారంభించిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**కరీంనగర్, నవంబర్ 29(సిద్దిపేట పవర్):**

శాతవాహన యూనివర్సిటీలో బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు గంగుల కమలాకర్ సూచన మేరకు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా కెసిఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మరియు మాజీ ఎంఎల్సీ నారదాసు లక్ష్మణ్ రావు , నగర బీ ఆర్ ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్లా హరిశంకర్ , రాష్ట్ర పార్టీ దీక్ష దీవస్ ఇంచార్జ్ చిరుమిల్ల రాకేష్ హాజరు హై కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి లాంగ్ లైవ్ కెసిఆర్ అంటూ నినదించారు. అనంతరం అక్కడ దీక్షకు కూర్చున్నటువంటి విద్యార్థి నాయకులకు పూల మాల వేసి దీక్షా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో తెలంగాణ రాష్ట్రం పూర్తిగా వివక్షకు గురి అయిందని ఆంధ్ర పెత్తం దారుల చేతిలో అడిగడుగునా ఇబ్బందులకు గురి అయ్యే సమయమది అది గమనించిన కేసీఆర్ అప్పుడు తన డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేసి ఆంధ్ర దోపిడీని అరికట్టి తెలంగాణ స్వాభిమానాన్ని కాపాడుకుందాం అని టీ ఆర్ ఎస్ అనే ఒక బలమైన శక్తి లాంటి పార్టీ తో ముందుకు వచ్చి సబ్బండ వర్ణాలను కలుపుకుని ముందుకు కదిలి చివరకు నవంబర్ 29, 2009 రోజున కరీంనగర్ వేదికగా ఆమరణ నిరాహార దీక్షకు బయలుదేరి వెళ్లి తన ప్రాణాన్ని సైతం లెక్క చేయకుండా చావు నోట్లో తల పెట్టి కేసీఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో ముందుకు కదిలి తెలంగాణ రాష్ట్రాన్ని రాజ్యాంగ ప్రక్రియ ద్వారా మాత్రమే సాధించగలమనీ రాజకీయ నాయకులందరికీ తెలంగాణకు జై కొట్టించిన ఒక మహా యోధుడి చరిత్ర లో ఒక మరుపురాని మధుర ఘట్టం దీక్షా దీవాస్ అని అన్నారు. అలాంటి కేసీఆర్ ఆలోచన విధానమే ఈ రోజు ఈ మనమంతా తెలంగాణ రాష్ట్రం లో పీలుస్తున్న స్వేచ్ఛా వాయువులు అని అన్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో బీ ఆర్ ఎస్ పార్టీ మాత్రమే తెలంగాణ ప్రజల పార్టీ అని అన్నారు. పొన్నం అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కెసిఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో అని కెసిఆర్ అన్న రోజు నుండి వెన్నంటే ఉన్న గులాబీ సైనికులుగా మేము అప్పటి నుండి ఇప్పటి వరకు వారి ఆశయ సాధనలో భాగంగా ముందుకు కదులుతున్నామని అన్నారు. శాతవాహన విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన దీక్షా దీవాస్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమం మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో అతిథిలుగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎం ఎల్ సి నారదాసు లక్ష్మణ్ రావు, రాష్ట్ర పార్టీ నుండి దీక్షా దీవాస్ఇంచార్జ్‌గా వచ్చిన మాజీ టిఎస్ టిఎస్ చైర్మన్ చిరుమిల్ల రాకేష్, నగర బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చల్లా హరిశంకర్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, కార్పొరేటర్ లు బండారు వేణు, కర్ర సూర్య శేఖర్, మీర్ షౌకత్ అలీ, నేతి రవి వర్మ , నయీం ,కేమసారం తిరుపతి, మిడిదొడ్డి నవీన్ ,రుద్ర రాధ తదితరులు పాల్గొన్నారు. దీక్షలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, బీ ఆర్ ఎస్ వీ కోఆర్డినేటర్ ద్యావ మధు సుధన్ రెడ్డి, శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్కా శ్రీనివాస్, రాష్ట్ర బీఆర్ఎస్వీ ప్రదాన కార్యదర్శి సబ్బని హరీష్, గంగాధర చందు, బండవేణు, బొంకూరి మోహన్, మల్లెంకి శ్రీనివాస్, మోగిలోజు వెంకట్, పొన్నం రాజు, నారదాసు వసంత్, అంజి పటేల్, ఉప్పు శివ, ఒడ్నాల రాజు, అఫ్రోజ్, పటేల్ శ్రవణ్ రెడ్డి, నరేష్ రెడ్డి, గుర్రం కిరణ్ గౌడ్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థలపై శిక్షణ కార్యక్రమం

**సిద్దిపేట పవర్ మిరుదొడ్డి నవంబర్ 29**

సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన మిరదొడ్డిలో స్థానిక కస్తూరిబా బాలికల పాఠశాలలో స్థానిక సంస్థలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్వో ఏఆర్ఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో గణేష్ రెడ్డి మాట్లాడుతూ నామినేషన్ వేసేది అభ్యర్థులసర్పంచ్ ఎన్నిక సందర్భంగా నామినేషన్ ప్రక్రియ నిబంధనతో పని చేయాలని అధికారులకు సూచించారు. నామినేషన్ వేసే అభ్యర్థులకు అర్థమయ్యే విధంగా నామినేషన్ వేసే విధానాన్ని తెలుపాలని ఈ సందర్భంగా తెలిపారు



# అయ్యప్పస్వామి దేవాలయంలో పడిపూజ వైభవం

**కాప్రా నవంబర్ 29(సిద్దిపేట పవర్):**

కాప్రా మున్సిపల్ పరిధిలోని సాయిమల అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం 18వ పడిపూజ ఘనంగా జరిగింది. దేవాలయ జనరల్ సెక్రటరీ మాదిరెడ్డి హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమాలు ఉదయం గణపతి హోమంతో ప్రారంభమయ్యాయి. అనంతరం అభిషేకాలు, పడిపూజ సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈలపాటి శ్రీనివాసరాజు భజనలతో ఆలయ పరిసరాలు భక్తిరసపరిణాళంగా మారాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, సిరిసిల్ల మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి, దేవాలయ చైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి, ట్రెజర్ శేఖర్ చారి, జాయింట్ సెక్రటరీ నిరంజన్ దాస్ పాల్గొన్నారు. అలాగే మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, పజ్జూరి పావని రెడ్డి, కృష్ణ యాదవ్, రామారావు, శ్రీహరి గౌడ్, యాదగిరి గౌడ్, కార్తీక్ గౌడ్, బాలకృష్ణారెడ్డి, జై మల్లారెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, సంతోష్ రెడ్డి,



నరసింహారెడ్డి, భూపాల్ రెడ్డి, చిన్నరెడ్డి, పోలీసులు కృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కళింగపట్నం హోటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

- **బొంగు రాజేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే**

**కొమురవెల్లి, నవంబర్ 29 (సిద్దిపేట పవర్)**



కొమురవెల్లి ప్రధాన రహదారి గుండా తిమ్మారెడ్డిపల్లి దగ్గర నూతనంగా బొంగు రాజేందర్ రెడ్డి నిర్మించిన కళింగ పట్నం మిలిటరీ హోటల్ ను జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ BRR ఫౌండేషన్ ద్వారా ఎన్నో సామాజిక సేవలు అందిస్తున్న బొంగు రాజేందర్ రెడ్డి నేను ఈరోజు ఈ హోటల్ ను ప్రారంభించడం ఆనందంగా ఉంది అని, ఈ హోటల్ రంగం లో ఆయన అభివృద్ధి సాధించాలి అని తెలిపారు..అదే విధంగా ఇదే రోజున బొంగు రాజేందర్ రెడ్డి జన్మదినం కావున గజమాల సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.. రాజేందర్ రెడ్డి మరియు అతని కుటుంబ సభ్యులు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు..





# మోసానికి మరో రూపం కాంగ్రెస్ పార్టీ

- **బిజెపి పట్టణ అధ్యక్షుడు బాసంగారి వెంకట్**





మోసానికి మరో రూపం కాంగ్రెస్ పార్టీ అని బిజెపి సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు బాసంగారి వెంకట్ అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్యాయం జరిగిందంటూ పార్టీ పిలుపుమేరకు పాత బస్టాండ్ వద్ద సీఎం దిష్టి బొమ్మ దగ్ధం చేయాలని చూడగా పోలీసులు అడ్డుకొని వన్ టౌన్ కు తరలించారు.ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లేషన్ పేరిట బీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ అమలు చేయలేదని మండిపడ్డారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు కేవలం 17 శాతం మాత్రమే ఇచ్చి మోసం చేశారని విమర్శించారు.బీసీలకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదన్నారు.బీసీలు కాంగ్రెస్ ప్రభుత్వం పై తిరగబడే రోజు దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు. బిజెపి నాయకులు కాసాని కొట్టు సంతోష్, గుండ్ల జనార్ధన్, తొడుపునూరి వెంకటేశం, దాబా నరేష్,లక్ష్మారెడ్డి,సురేష్,భోగి శ్రీనివాస్, సంతోష్,గంధం కర్నాకర్ అరిగే యాదగిరి తాడేపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.,

# సికింద్రాబాద్‌లో కెసిఆర్ దీక్ష దివాస్ ..

- **ఆశ్రయ గర్ల్స్ హోమ్‌లో అన్నదానం**

**సికింద్రాబాద్, నవంబర్ 29 (సిద్దిపేట పవర్ ):**



తెలంగాణ జాతిపిత, ఉద్యమ సూర్యుడు కెసిఆర్ దీక్ష దివాస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిహెచ్ఎంసి మాజీ కోఆప్షన్ మెంబర్, తెలంగాణ ఉద్యమకారుడు సి.నరసింహ ముదిరాజ్ ఆధ్వర్యంలో శని వారం సికింద్రాబాద్‌లో పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. హిల్స్ స్ట్రీట్ హై స్కూల్ వద్ద ఉన్న ఆశ్రయ హోమ్ ఫర్ గర్ల్స్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశోక్, మాధురి, క్రిస్టఫర్, సాయి ప్రసాద్, సందీప్, వినయ్, నారాయణ, రాము, రఘు, వెంకట్, పరశురామ్ పాల్గొన్నారు. దీక్ష దివాస్ దినోత్సవం సందర్భం గా సమాజ సేవలో భాగంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని మాజీ జీహెచ్ఎంసీ కో-ఆప్షన్ సభ్యుడు, తెలంగాణ ఉద్యమకారుడు సి. నరసింహ ముదిరాజ్ తెలిపారు.

# సీబీసీ రాజ్యాంగ దినోత్సవ ఫోటో ఎగ్జిబిషన్

- **సందర్శించిన జస్టిస్ నరసింహా రెడ్డి**

**సికింద్రాబాద్, నవంబర్ 29 ( సిద్దిపేట పవర్ ):**



కేశవ్ మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ సహకారంతో సీబీసీ ఏర్పాటు చేసిన రాజ్యాంగ దినోత్సవ ఫోటో ఎగ్జిబిషన్‌ను పాట్నా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, హుయా ఛాన్సలర్ జస్టిస్ ఎల్.నరసింహా రెడ్డి శనివారం సందర్శించారు. సీబీసీ ఏడీజీ శ్రుతి పాటిల్ ఆయనతో ఉన్నారు. రాజ్యాంగ దినోత్సవం, వందేమాతరం @150పై ఏర్పాటు చేసిన ప్యానెల్‌లను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు రాజ్యాంగ ఇతివృత్తాలను అందుబాటులోకి తెచ్చిన విధానాన్ని జస్టిస్ రెడ్డి అభినందించారు. కేశవ్ మెమోరియల్ కాలేజ్ ఆఫ్ లా విద్యార్థులతో మాట్లాడిన ఆయన— అంబేద్కర్ నేతృత్వంలోని ముసాయిదా కమిటీ కృషి వల్లే మన రాజ్యాంగం అద్భుత పత్రంగా నిలిచిందని, రాజ్యాంగం అనుకూలతే దాని బలం అని చెప్పారు. ప్రాథమిక హక్కులతో పాటు పౌరులు ప్రాథమిక విధులను నిర్వర్తించడం అత్యంత ముఖ్యం అని జస్టిస్ రెడ్డి పేర్కొన్నారు. యోగా, కుటుంబ వ్యవస్థలు, సహనం వంటి భారతీయ విలువలు ప్రపంచ గుర్తింపు పొందుతున్నాయని అన్నారు. తరువాత విద్యార్థులతో మాటామంతీ జరిపారు. కార్యక్రమంలో కేఎంఈఎస్ కార్యదర్శి ఏ.వి. సుబ్రహ్మణ్యం, సంయుక్త కార్యదర్శి బి. శ్రీధర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. వాణి అక్కపెద్ది తదితరులు పాల్గొన్నారు.

# పవర్‌గ్రిడ్ సాంస్కృతిక మహోత్సవం & హస్తకళల ప్రదర్శన

- **ఆకట్టుకున్న ప్రదర్శనలు**

**సికింద్రాబాద్, నవంబర్ 29 ( సిద్దిపేట పవర్ ):**





పవర్‌గ్రిడ్ సదర్న్ రీజియన్I క్షేత్రీయ సాంస్కృతిక మహోత్సవం & హస్తకళల ప్రదర్శన 2025 విజయవంతంగా హైదరాబాద్‌లోని శ్రీ సత్య సాయి నిగమాగమంలో నిర్వహించబడింది. ప్రాథమిక రౌండ్లలో ఎంపికైన ఆరు జట్లు తమ ప్రతిభను, సృజనాత్మకతను ఈ సాంస్కృతిక మరియు కళాత్మక వేడుకలో ప్రదర్శించాయి. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథి దోమన్ యాదవ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (సదర్న్ రీజియన్I) హస్తకళల ప్రదర్శన మరియు సాంస్కృతిక మహోత్సవాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ వేడుకకు అరుణ్ కుమార్, సీజీఎం ( హెచ్.ఆర్), టీవీఎస్ ప్రవీణ్ కుమార్, సీజీఎం (ఏఎం), మరియు బీబీ రథ్, సీజీఎం (ప్రాజెక్ట్స్) వంటి సీనియర్ అధికారులు హాజరయ్యారు. అరుణ్ కుమార్, సీజీఎం (ఎచ్ఆర్), అతిథులను మరియు పాల్గొనేవారిని ఆహ్వానిస్తూ, “ఏ జట్టు గెలిచినా, చివరికి అది పవర్‌గ్రిడ్ విజయం” అని ఆయన పేర్కొంటూ, అందరూ ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ప్రదర్శించాలని, నిజమైన సంతోషం విజయంలో కాకుండా కృషిలో మరియు ఐక్యతలో ఉందని ప్రోత్సహించారు. ప్రారంభ ప్రసంగంలో దోమన్ యాదవ్ సీనియర్ రిటైర్డ్ ఉద్యోగులను ఈ వేడుకకు విచ్చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, అన్ని జట్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఒక జట్టును సదర్న్ రీజియన్I తరపున ప్రతినిధిగా ఎంపిక చేస్తామని ఆయన పేర్కొన్నారు. సాంస్కృతిక పోటీలకు న్యాయనిర్ణేతలుగా కళాకృష్ణ - ఆంధ్రనాట్యం ప్రముఖ ప్రవక్త, డా. సి. కృష్ణ రెడ్డి - రిటైర్డ్ ప్రొఫెసర్, ఫోక్ ఆర్ట్స్ విభాగాధిపతి & డీన్, ఫైన్ ఆర్ట్స్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్, మరియు ప్రొ. పి. జ్యోతి - ప్రముఖ తెలుగు పండితురాలు మరియు ఫోక్‌లోరిస్ట్ వ్యవహరించారు. హస్తకళల ప్రదర్శనకు శోభా రాణి, సత్య గౌరిశ్, మరియు డా. మహేష్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ఆకర్షణగా హైదరాబాద్ సబ్‌స్టేషన్ బృందం ప్రదర్శించిన బాలే ఉంది. ఇది గిరిజనుల జీవనశైలిని, ధనిక వ్యాపారుల దురాశ వల్ల సహజ సంపద నాశనం, పర్యావరణ అసమతుల్యత, కాలుష్యం, మేఘ విస్ఫోటనం కారణంగా అకస్మాత్తుగా కురిసే భారీ వర్షాలు, ప్రాణనష్టం మరియు ఆస్తినష్టం వంటి సమస్యలను ప్రతిబింబించింది. ఈ ప్రభావవంతమైన ప్రదర్శన పోటీలో విజేతగా నిలిచింది.

సాంస్కృతిక పోటీ ఫలితాలు:
విజేత - హైదరాబాద్ సబ్ స్టేషన్
1వ రన్నరప్ - కడప సబ్ స్టేషన్
2వ రన్నరప్ - ఆర్ ఎచ్ క్యూ
ప్రోత్సాహక బహుమతి - శ్రీకాకుళం సబ్ స్టేషన్

ఈ మహోత్సవంలో RHQ సీనియర్ అధికారులు మరియు ఉద్యోగుల కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని, వేడుకకు మరింత ఆత్మీయతను చేకూర్చారు. ఈ కార్యక్రమం కళాత్మక ప్రతిభను మాత్రమే కాకుండా ఉద్యోగులు మరియు వారి కుటుంబాల మధ్య బంధాలను మరింత బలపరిచింది. ప్రాంతీయ సాంస్కృతిక మహోత్సవం మరియు హస్తకళల ప్రదర్శన 2025 సదర్న్ రీజియన్I యొక్క సాంస్కృతిక వారసత్వం మరియు సృజనాత్మకతకు నిదర్శనంగా నిలిచి, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ చిరస్మరణీయ అనుభూతులను అందించింది.

# 2010 కి ముందు ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

**చేర్యాల, నవంబర్ 29 (సిద్దిపేట పవర్)**

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ చేర్యాల మండల అధ్యక్ష కార్యదర్శులు గదరాజు నర్సింహులు మరియు చదరపల్లి నరేష్ లు మాట్లాడుతూ 2010 కి ముందు ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి అని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సంఘ సభ్యత్వ సేకరణలో భాగంగా చేర్యాల మండలంలోని ZPHS&MPPS ఆకునూరు మరియు SC కాలనీ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను సేకరించారు. NCTE విడుదల చేసిన టెట్ జీవో కన్నా ముందు నియామకం పొందిన ఉపాధ్యాయులను కూడా టెట్ తప్పనిసరిగా పాస్ కావాలని ఇచ్చిన ఉత్తర్వులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ, నియామకం పొంది 25,30 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన తర్వాత ప్రస్తుతం టెట్ తప్పనిసరి చేస్తూ ఉపాధ్యాయులను మానసిక క్షోభకు గురిచేయడం సరైనది కాదని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది అని వారు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఆకునూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శనిగరం వీరాస్వామి, టిపిటిఎఫ్ జిల్లా నాయకులు పాశికంటి వెంకటరమణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అయోధ్య, మరియు టిపిటిఎఫ్ సంఘ సభ్యులు అశోక్ రెడ్డి, సంతోష్ రెడ్డి, రవీందర్, శ్రీశైలం, సమ్మయ్య, సరోజినీ దేవి, దేవయ్య, శోభారాణి, ప్రవళిక గార్లు మరియు పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# గ్రామ అభివృద్ధి కోసం నన్ను గెలిపించండి

- **గ్రామ అభివృద్దే నా లక్ష్యం**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

గ్రామ ప్రజలను కోరిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుకునూరి కృష్ణ గ్రామ అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తిని సర్పంచిగా ఎన్నుకోవాలని కుకునూరి కృష్ణ అన్నారు. జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న తనను ఆదరించి ఎన్నుకోవాలని తెలిపారు. ఇప్పటికే గ్రామంలో తాను రూపాయలు 1.20 లక్షలు వెచ్చించి వెచ్చించి తన సొంత డబ్బుతో పైపులైన్ వేయించానని, అదేవిధంగా అడవిలో వాహనాలకు రోడ్డుకు అడ్డంగా ఉన్న కొమ్మలను వారి కోరిక మేరకు కచ్చితంగా సర్పంచ్ అవుతానని జోష్యం చెప్పారు.



# ఏకగ్రీవంగా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడిగా తలకొక్కుల ప్రేమ్ కుమార్



**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి:**

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పద్మశాలి యువజన సంఘం అధ్యక్షునిగా తలకొక్కుల ప్రేమ్ కుమార్ ఉపాధ్యక్షుడిగా షేర్ల నర్సింలు, ప్రధాన కార్యదర్శిగా హనుమండ్ల నాగరాజు నేత, కోశాధికారిగా గుండు మల్లేశం సహాయ కార్యదర్శిగా రాచకొండ సాయి మహేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పద్మశాలీల ఐకమత్యానికి బలోపేతానికి అనేక సేవా కార్యక్రమాలలో పాలుపంచుకుంటూ పద్మశాలిల అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు. మాపై నమ్మకం ఉంచి ముచ్చటగా మూడోసారి ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. మమ్ములను ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా పాదాభివందనాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పద్మశాలి సంఘం అధ్యక్షులు బొల్లిబత్తుల దేవదాస్ పద్మశాలి సంఘం కార్యవర్గ విస్తరణ లో భాగంగా సుమారు 25 మందిని కార్యవర్గంలోకి తీసుకోవడం జరిగింది. ముఖ్య సలహాదారులుగా స్వర్గం చంద్రం, వల్లం దాస్ సత్యనారాయణ ఎనగందుల రామచంద్రం తలకొక్కుల మధుసూదన్ గాడిపల్లి బలరాం దేవసాని వాసుదేవ్ పెండెం వెంకటేశం సి టీవీ ఛానల్ గుల్లపల్లి కుమార్ మెరుగు శ్రీనివాస్ కార్య వర్గ సభ్యులుగా స్వర్గం రాములు రిటైర్డ్ టీచర్, పెద్దూరి దక్షిణామూర్తి తుమ్మదాసు సబ్బని చంద్రమౌళి దేవసాని రవి మాదాసు కృష్ణ తోపాటు 15 మంది కార్యవర్గ సభ్యుని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు బోల్లి బత్తుల దేవదాస్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు దేవులపల్లి రాజారామ్ దొంతుల ప్రభాకర్, స్వర్గం రాజేశం, శ్రీనివాస్ టీచర్, బత్తిని నరేష్ ,పెండెం వెంకటేశం, పెండెం కృష్ణ ,ఎడెల్లి విష్ణు, సిలివేరి వెంకటేష్, దొంతుల ఆనంద్, బొడ్డు రమేష్, నల్ల శివకుమార్, శ్రీనివాస్ రిటైర్డ్ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

# దీక్షా దివస్ సందర్భంగా కేటీఆర్ పిలుపుతో భారీ బైక్ ర్యాలీ

**సికింద్రాబాద్, నవంబర్ 29 ( సిద్దిపేట పవర్ ):**



దీక్షా దివస్ పురస్కరించుకొని శని వారం కేటీఆర్ సూచనలతో అన్ననగర్ నుంచి తెలంగాణ భవన్ వరకూ భారీ బైక్ ర్యాలీ ని ర్వహించారు. ఈ సందర్భంగా మాజీ బేవరేజ్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్ సమక్షంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మార్కెట్ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్, జిహెచ్ఎంసి మాజీ కోఆప్షన్ మెంబర్ నరసింహ ముదిరాజ్, పానస సంతోష్, అశోక్ కుమార్, మాధురి, క్రిస్టఫర్, సాయి ప్రసాద్, సందీప్, వినయ్, నారాయణ, రాము, రఘు, వెంకటేష్, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

# దీక్షా దివస్ సందర్భంగా సిద్దిపేటలో జరిగిన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్న మాజీ మంత్రి తన్నీరుహరీష్ రావు మరియు దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ నవంబర్ 29 ప్రతినిధి**

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ నుంచి జిల్లా పార్టీ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీగా బయలుదేరిన హరీష్‌రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి ,బీఆర్ఎస్ నేతలు, పార్టీ శ్రేణులు మార్గమధ్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి, ఆచార్య జయశంకర్ సార్ విగ్రహానికి ఘన నివాళులర్పించి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద దీక్షా దివస్ స్మారక పైలాన్‌ను ఆవిష్కరించనున్న హరీష్ రావు మరియు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అనంతరం రంగధంపల్లి చౌరస్తాలోని అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి.. జిల్లా పార్టీ కార్యాలయానికి చేరుకోనున్న హరీష్ రావు మరియు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తదితరులు పాల్గొన్నారు





# వట్టిపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా భూమా విజయ్ కుమార్ నామినేషన్ దాఖలు

- **పాలకుడు కాదు ప్రజల సేవకుడుగా వస్తున్నా**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

జగదేవపూర్ మండలం వట్టిపల్లి గ్రామ అభివృద్ధి నా కళ నా ఆశయం నా జీవిత లక్ష్యం బిఅర్ఎస్ పార్టీ లో క్రియాశీలక పాత్ర పోషిస్తూ గ్రామ అభివృద్ధి దిశగా పాటు పడుతూ గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ గ్రామం లో ఎంతో మంది బాధిత కటుంబాలకు అండగా ఆర్థిక సహాయం అందజేస్తూ ప్రజల కోసం పని చేస్తూ వస్తున్న,కానీ నేడు బి అర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. ప్రజలు సమావేశమై నా పై నమ్మకం తో నాకు గ్రామ బిఆర్ఎస్ పార్టీ భూమా విజయ్ కుమార్ ను సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖాలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ వట్టిపల్లి గ్రామ ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటా గ్రామాన్ని పార్టీలకు అతీతంగా అభివృద్ధి కోసం పని చేస్తానని పేర్కొన్నారు.గ్రామ పెద్ద కొడుకుగా ఒక తమ్ముడి గా మీరు నన్ను ఓటు వేసి గెలిపిస్తారని,గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ గా ఎన్నికల బరిలోకి మీ ముందుకు వస్తున్నాను.పెద్ద మనసుతో ఆలోచించి నన్ను ఆశీర్వదించండి.అయన తో పాటుగా యశ్వంత్ రెడ్డి ఎల్లయ్య మోహన్ రెడ్డి యం సూరి కె రాములు అమరేందర్ రెడ్డి కనకయ్య సురేష్ డాక్టర్ వెంకటేష్ గోలి శ్రీను



కే. రాజు తదితరులు ఉన్నారు.

# ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున ఇలాంటి ధర్నాలకు ర్యాలీలకు అనుమతి లేదు.

- **భూంపల్లి ఎస్సై హరీష్ గౌడ్**

**సిద్దిపేట పవర్ భూంపల్లి నవంబర్ 29**

సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం పరిధిలోని భూంపల్లి అక్బర్ పేట మండల పరిధిలో ఎస్సై హరీష్ గౌడ్ మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ అమలులో ఉంది కాబట్టి ఎటువంటి ధర్నా , ర్యాలీలు,రాస్తారోకో లు అనుమతించబడవు కావు మండల ప్రజలు గమనించాలని విజ్ఞప్తి అంతే కాకుండా మన మండలం లో రేపటినుండి నామినేషన్ ప్రక్రియ మొదలవుతుంది కావున నామినేషన్ వేసే అభ్యర్థులు మరియు వారి అనుచరులు ఎటువంటి ర్యాలీ ,ప్రోగ్రాం చేయాలి అనుకున్న ముందస్తు అనుమతి తప్పనిసరి ప్రజలకి ఇంకొక సమాచారం ఎలక్షన్ కోడ్ అమలులో ఉంది కావున నగదు 50000/ ఎక్కువ తమవెంట తీసుకొని వెళ్ళరాదు ఒకవేళ ఉంటే వాటికి సరైన ధృవీకరణ పాత్రలు తీసుకొని వెళ్ళాలి లేని యెడల అట్టి నగదు సీజ్ చేయటం జరుగుతుంది . గ్రామీణ ప్రాంత ఎలక్షన్ కావున ఎవరు కూడా విద్వేషాలకు గానీ గొడవలకి గానీ ప్రలోభాలకు గానీ పాల్పడకుండా ప్రశాంత వాతావరణం లో ఎన్నికలు



జరుపుకోవాలని ఎస్సై తెలిపారు.

# పగుళ్లు వచ్చిన, నీళ్లు పారుతున్న పట్టించుకోని అధికారులు

- **బి.ఆర్.ఎస్ రెండవ వార్డు ఇంచార్జి పచ్చిమడ్ల సిద్ధిరాములు గౌడ్**

**చేర్యాల, నవంబర్ 29 (సిద్దిపేట పవర్)**

చేర్యాల పట్టణంలో రెండవ వార్డు లో ఉన్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ కు పగుళ్లు వచ్చాయని, నీళ్ళు కూడా నిండి కింద పోతున్న కూడా అధికారులు పట్టించుకోవడం లేదు అని, బి ఆర్ ఎస్ నాయకుడు పచ్చిమడ్ల సిద్ధిరాములు గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు..ఈ సందర్భంగా సిద్ధిరాములు గౌడ్ మాట్లాడుతూ ఈ వాటర్ ట్యాంక్ పక్కనే కొన్ని ఇండ్లు ఉన్నాయి అని, వారు ఈ పగుళ్లు వచ్చిన ట్యాంక్ ఎపుడు కూలుతుందో అని భయం భయంగా జీవిస్తున్నారు అని తెలిపారు..అధికారులు వెంటనే స్పందించి ఈ వాటర్ ట్యాంక్ ను బాగుచేయాలి అని సిద్ధిరాములు అధికారుల ను విన్నవించారు..











# ఉద్యమ గడ్డ లో నాటి ఉద్యమ ఉత్సాహం...

- **ఉద్యమ యోధులను స్మరిస్తూ.. మహనీయుల కు నివాళ్లు అర్పిస్తూ...**
- **16 ఏళ్ల చారిత్రాత్మక దీక్షను స్మరిస్తూ.. సిద్దిపేట లో ఘనంగా దీక్షా దివస్ వేడుకలు..**
- **పట్టణం ప్రధాన రహదారి లో భారీ బైక్ ర్యాలీ...**
- **వందలాది మంది గా తరలి వచ్చిన గులాబీ శ్రేణులు...**

**సిద్దిపేట పవర్**



నవంబర్ 29 కెసిఆర్ గారి చారిత్రాత్మక దీక్ష కు 16 ఏళ్ళు అయిన సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారి ఆధ్వర్యంలో దీక్షా దివస్ కార్యక్రమం ఘనంగా జరిగింది.. ఈ సందర్భంగా సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ నుండి పొన్నాల జిల్లా పార్టీ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఉద్యమ గడ్డ పై ఉద్యమ ఉత్సాహం గా బైక్ ర్యాలీ సాగింది.. ఒక వైపు ఉద్యమ యోధులు... మరో వైపు మహనీయులను స్మరిస్తూ సిద్దిపేట పట్టణం లో బైక్ ర్యాలీ సాగింది... రూరల్ పోలీస్ స్టేషన్ చౌరస్తా లో గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించి అనంతరం బైక్ ర్యాలీ ప్రారంభం అయింది.. కోటిలింగాల దేవాలయం వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి వందనం సమర్పించారు, అలానే ఆచార్య జయశంకర్ గారి విగ్రహానికి పూల మాల వేసీ నివాళ్లు అర్పించారు.. పాత బస్టాండ్ వైపు సాగుతు పాత బస్టాండ్ వద్ద పూలె విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి నివాళ్లు అర్పించారు.. బి జె ఆర్ చౌరస్తా వద్ద బిజెర్ విగ్రహానికి నివాళ్లు అర్పించి రంగదాంపల్లి అమర వీరుల స్థూపం వద్ద అమరుల ను స్మరించుకున్నారు.. అనంతరం 1531రోజుల దీక్షా శిభిరం స్మృతి చిహ్నం ను క్యాంప్ కార్యాలయం వద్ద పునః ప్రారంభం చేశారు.. ఇలా నాటి ఉద్యమ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ బైక్ ర్యాలీ నిర్వహించి ఉద్యమ గడ్డ పై ఉద్యమ స్మృతులను మరో సారి గుర్తు తెచ్చుకొని పార్టీ శ్రేణులకు కొత్త ఉత్సాహన్ని ఇచ్చారు...

# ఉద్యమాల గడ్డ సిద్దిపేట.

- **దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

**సిద్దిపేట పవర్ నవంబర్ 29 దుబ్బాక**

తెలంగాణ ఉద్యమం లో సిద్దిపేట కీలక పాత్ర పోషించిందని,దీక్షా దివస్ స్ఫూర్తి తోనే తెలంగాణ సాకారమైందని దుబ్బాక ఎమ్మెల్యే, జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం లో సిద్దిపేట తో పాటు దుబ్బాక కీలక పాత్ర పోషించిందన్నారు. ఉద్యమ నాయకుడు సోలిపేట రామలింగారెడ్డి తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసాడని గుర్తు చేశారు.. దీక్షా దివస్ స్ఫూర్తి తో ముందుకు సాగాలన్నారు.




# జగదేవపూర్ గ్రామ అభివృద్ధే నా జీవిత లక్ష్యం

**జగదేవపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పనుగట్ల శ్రీనివాస్ గౌడ్**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

జగదేవపూర్ గ్రామం అభివృద్ధి నా కళ నా ఆశయం నా జీవిత లక్ష్యం బిఅర్ఎస్ పార్టీ లో క్రియాశీలక పాత్ర పోషిస్తూ గ్రామ అభివృద్ధి దిశగా పాటు పడుతూ గ్రామ ప్రజల సమస్యల ను పరిష్కరిస్తూ గ్రామంలో బాధిత కటుంబాల కు అండగా ఆర్థిక సహాయం అందజేస్తూ ప్రజల కోసం పని చేస్తూ వస్తున్న కానీ నేడు బిఅర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. ప్రజలు సమావేశమై నా పై నమ్మకం తో నాకు గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ నామినేషన్ దాఖాలు చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జగదేవపూర్ గ్రామ ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటా గ్రామాన్ని పార్టీలకు అతీతంగా అభివృద్ధి కోసం పని చేస్తాను. గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ గా ఎన్నికల బరిలోకి మీ ముందుకు వస్తున్నాను. పెద్ద మనసుతో ఆలోచించి నన్ను ఆశీర్వదించండి.మీ ఇంట్లో పెద్ద కొడుకుగా తమ్మునిగా ఒక అన్నగా వస్తున్న పేద మనస్సు తో ఆశీర్వదించండి.



# నేను మీ ఇంటి బిడ్డను

- **జగదేవపూర్ గ్రామ అభివృద్ధే భావించిన వ్యక్తి నీ నన్ను ఆశీర్వదించండి**
- **జగదేవపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కొంపల్లి కరుణాకర్**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

ఒకప్పుడు మీ చల్లని ఆశీస్సులు నా మీద చూపిస్తూ నన్ను కొంపల్లి కరుణాకర్ నీ సర్పంచ్ గా గెలపించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆ సమయంలో మీరు ఇచ్చిన సహాయ సహకారాలు నేను ఎన్నటికీ మరచిపోలేను. గ్రామ సమస్యల మీద అభివృద్ధి మీద అనుభవం ఉన్న నన్ను గెలిపించాలని,అలాగే మనం బాగుండాలి అన్నా, మన ఊరు బాగుండాలి అన్నా మీ బిడ్డను అయిన నన్ను మరొక్కసారి ఆశీర్వదించి ఈ ఎన్నికల్లో సర్పంచ్ గా గెలిపించాలని కోరుకుంటున్నాను. జగదేవపూర్ గ్రామ అభివృద్ధే నా లక్ష్యంగా భావించే నన్ను పెద్ద మనస్సు తో మీలో కుటుంబ



సభ్యునిగా ఒక తమ్మునిగా ఒక కన్నా కొడుకుగా ఆశీర్వదిస్తూ మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరుకుంటున్నానీ అన్నారు.